## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 77 | సోమవారం, జూన్ 17, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8


## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూన్ 16 :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా గాజువాక శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం రాత్రి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న కింజరాపు అచ్చెన్నాయుడు మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత పార్టీ పదవి నుంచి వైదొలిగారు. ఈ నేపథ్యంలో ఆ పదవిలో పల్లా శ్రీనివాసరావును నియమించాలని అధినేత చంద్రబాబు మూడు రోజుల క్రితమే నిర్ణయించి, ఆ విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. అయితే ఆదివారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. తాజా ఎన్నికల్లో రాష్ట్రంలోనే గాజువాక అసెంబ్లీ స్థానం నుంచి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన పల్లా శ్రీనివాసరావుకు మంత్రి పదవి వస్తుందని అంతా భావించారు. పదవుల పంపకంలో సమీకరణల నేపథ్యంలో పల్లాకు మంత్రి పదవి రాలేదు. ఈ నేపథ్యంలో పార్టీలో అత్యున్నతమైన రాష్ట్ర అధ్యక్ష పదవిని అధినేత కట్టబెట్టారు. వెనుకబడిన యాదవ సామాజికవర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావు కుటుంబం తెలుగుదేశం పార్టీలో ఉంది. పల్లా తండ్రి సింహాచలం 1994లో విశాఖ-2 నుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పల్లా శ్రీనివాసరావు 2020 నుంచి విశాఖ పార్లమెంటు అధ్యక్షునిగా సుమారు నాలుగేళ్లు పనిచేశారు. ఇదిలావుండగా ఉత్తరాంధ్ర నుంచి కిమిడి కళావెంకటరావు, కింజరాపు అచ్చెన్నాయుడు తరువాత రాష్ట్ర అధ్యక్ష పదవి వరించిన మూడో వ్యక్తి పల్లా శ్రీనివాసరావే. ఈ ముగ్గురు కూడా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు కావడం గమనార్హం.

### ఆరేళ్ల బాలిక రేప్, హత్య ఘటన..

## బాధితులను పరామర్శించిన మంత్రులు

పెద్దపల్లి జిల్లాలో జరిగిన ఆరేళ్ల బాలిక రేప్ కేసులో నిందితుడికి చట్ట పరంగా శిక్ష పడుతుందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఆదివారం మంత్రి సీతక్క, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పలువురు ఎమ్మెల్యేలతోపాటు మంత్రి శ్రీధర్ బాబు బాధిత కుటుంబాన్ని పరామార్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని.. నిందితుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమన్నారు. హత్యాచార ఘటన తనను కలిచివేసిందని తెలిపారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా ఉన్నారని చెప్పారు. నిందితుడిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని శ్రీధర్ బాబు అన్నారు.



## కేసీఆర్ అభ్యంతరాలను పునఃపరిశీలిస్తాం

### జస్టిస్ నర్సింహారెడ్డి వెల్లడి



హైదరాబాద్, జూన్ 16 : ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు ఒప్పందం, భద్రాద్రి, యాదాద్రి పవర్‌ప్లాంట్ల నిర్మాణంపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సంధించిన లేఖపై స్పందించారు. కేసీఆర్ లేవనెత్తిన అభ్యంతరాలను తాము పునఃపరిశీలిస్తామని తెలిపారు. కేసీఆర్ శనివారం పంపించిన లేఖలో కమిషన్ చట్టబద్ధతను ప్రశ్నించారు. కమిషన్ చైర్మన్ పదవి నుంచి జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో జస్టిస్ నర్సింహారెడ్డి ఆదివారం ఒక న్యూస్ చానల్‌తో మాట్లాడుతూ.. కేసీఆర్ లేఖపై నిపుణులతో చర్చిస్తానని తెలిపారు. లేఖలో కొన్ని ప్రశ్నలకు కేసీఆర్ సమాధానాలిచ్చారని, పలు అంశాలను లేఖలో ప్రస్తావించారని, కేసీఆర్ చెప్పిన వివరాలకు, వాస్తవాలకు సరిపోల్చాల్సి ఉన్నదని పేర్కొన్నారు.కేసీఆర్ రాసిన లేఖపై కమిషన్ మంగళవారం సమీక్షించే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

### మంగళవారం మరో ఇద్దరి విచారణ

తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, విద్యుత్తు జేఏసీ నేత రఘును కూడా జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ మంగళవారం విచారించనున్నది. ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరుకావాలని వారిద్దరికీ విచారణ కమిషన్ కార్యాలయ వర్గాలు సమాచారాన్ని అందించాయి.

## గనులు వేలం వేస్తారా.. వేయమంటారా?

న్యూఢిల్లీ: ఇప్పటికే కాలం గడిచిపోయింది, తొమ్మిదేళ్లు దాటింది, ఏ ఒక్క ఖనిజ క్షేత్రానికి వేలం వేయలేదు. జూన్ 30వరకు కనీసం ఆరు బ్లాక్‌లకు వేలం నిర్వహించాలి. ఒకవేళ మీరు ఆ పని చేయలేకపోతే మేమే అందుకు పూనుకుంటాం. అని కేంద్ర గనుల మంత్రిత్వశాఖ తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వానికి ఆదివారం నాడు ఘాటైన లేఖ రాసింది. తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో అత్యం త విలువైన మినరల్స్ గనులు ఉన్నాయి. ఈ విషయాన్ని సశాస్త్రీయ సర్వేల తరువాత భూగర్భ పరిశోధనా విభాగం నిర్ధారించింది. ఇప్పటికే 11 బ్లాక్‌లకు సంబంధించిన జియాలాజికల్ రిపోర్టులను తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. వీటి ని వేలం వేయాలని సూచించారు. వీటిలో ఐదు ఇనుప ఖనిజాలు, ఐదు సున్నపురాయి గనుల క్షేత్రాలు ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఒక్కటి మెగ్నీషియం బ్లాక్ ఉంది. పలు సార్లు కేంద్ర గను ల మంత్రిత్వశాఖ వీటి వేలం గురించి గుర్తు చే స్తూ వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశలో చర్యలు తీసుకోలేదు. దీనిని ఇప్పుడు కేంద్ర గనుల శాఖ తీవ్రంగా పరిగణించింది. తెలంగాణలో మినరల్ బ్లాక్‌లను వేలం ప్రక్రియ ద్వారా కేటాయించే ప్ర క్రియ 2015లో ఆరంభమైంది. చాలా సంవత్సరాలుగా వేలం పాటలు ఆగి ఉన్న దశలో ఇటీవ లే కేంద్రం తెలంగాణ ప్రభుత్వానికి ఘాటైన లేఖ పంపించింది. మొత్తం గనులలో కనీసం ఆరింటికి ఈ నెల చివరిలోగా వేలం పాటల ప్రక్రియ, కేటాయింపులు పూర్తి కావాలని ఇందులో నిర్దేశించారు. ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకుండా ఉంది. ఇక ఇప్పటి గడువునే తుది గడువుగా భావించాల్సి ఉంటుంది. లేకపోతే ఈ పనేదే తామే చేస్తామని కేంద్ర గనుల మంత్రిత్వశాఖ హెచ్చరించింది. అసాధారణ పరిస్థితులలో అం టే రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సరైన స్పందన లేకపోతే మినరల్ బ్లాక్‌లను కేంద్ర మే వేలం వేసేందుకు వీలు కల్పించేలా 2021లో మైనింగ్ రూల్స్‌కు సవరణ చేశారు. పరస్పర ఒప్పందం మేరకు సకాలంలో వేలం వేయాల్సి ఉంటుంది. లేకపోతే ఈ ప్రక్రియ కేంద్రం పరిధిలోకి వెళు తుంది. విలువైన ఖనిజాల వేలం ప్రక్రియల సంబంధిత వ్యవస్థను దేశంలో ప్రవేశపెట్టిన తరువాత మొత్తం మీద 354 ప్రధాన మినరల్ బ్లాక్‌ల ఆక్షన్ జరిగింది. వీటిలో ఇప్పటివరకూ 48 బ్లాక్‌లలో తవ్వకాలు , ఉత్పత్తి ఆరంభమయ్యాయి. రాష్ట్రాలలోని మినరల్ బ్లాక్‌ల వేలం ద్వారా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయ వనరులు గణనీయంగా పెరిగాయి. భూగర్భ నిక్షిప్త గనులను వెంటవెంటనే వేలం వేయడం , అక్కడ ఉత్పత్తి ఆరంభమయ్యి, స్థానిక ప్రజలకు ఉపాధి పనిలో పనిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సరైన విధంగా ఆర్థిక ప్రగతికి దో హదమవుతుంది. నిర్దిష్ట రీతిలో సరైన ఆదాయ వనరులు ఖరారు అవుతాయి. ప్రత్యేకించి స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇనుమడిస్తాయి.



## స్పీకర్‌గా అయ్యన్న

### డిప్యూటీ స్పీకర్‌గా జనసేన ఎమ్మెల్యే
### రేసులో పంతం నానాజీ.. లోకం మాధవి
### చీఫ్ విప్‌గా ధూళిపాళ్ల నరేంద్ర!
### శాసనసభ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు



అమరావతి, జూన్ 16 : ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే, బీసీ నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఖరారుచేసినట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నుంచి 24,676 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన ఆయన అసెంబ్లీలో అడుగు పెట్టడం ఇది ఏడోసారి. 1982లో పార్టీ ఆవిర్భావ సమయం నుంచీ టీడీపీలో ఉన్నారు. 1983, 85, 94, 99, 2004, 14, 24ల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1996లో అనకాపల్లి నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గాల్లో పనిచే శారు. ఇటీవలి మంత్రివర్గ ఏర్పాటులోనే ఆయనకు బెర్తు లభించడం ఖాయమని ఆ పార్టీ వర్గాలు భావించాయి. కానీ సామాజిక సమీకరణల దృష్ట్యా అవకాశం దక్కలేదు. గత ఐదేళ్లలో అధికార వైసీపీపైన, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపైనా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. దీంతో ఆయనపై పలు అక్రమ కేసులు బనాయించారు. నిర్భయ చట్టం కింద కూడా కేసు నమోదు చేశారు. ఇరిగేషన్ భూమికి ఫోర్జరీ ధ్రువపత్రాలతో ఎన్‌వోసీ తీసుకున్నారన్న ఆరోపణలతో సీఐడీ పోలీసులు 2022 నవంబరు 2వ తేదీన అర్ధరాత్రి దాటాక ఇంటి గోడలు దూకి మరీ ఆయన్ను, ఆయన కుమారుడిని అరెస్టు చేయడం తెలిసిందే. తాజా ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం అనంతరం ఏర్పాటైన మంత్రివర్గంలో చంద్రబాబు ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేకపోయారు. దరిమిలా స్పీకర్ పదవి ఇవ్వాలని నిర్ణయించారు. స్పీకర్ పదవిని కోరుతూ ఒకరిద్దరు సీనియర్లు ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడగా.. అయ్యన్నను ఎంపిక చేస్తున్నట్లు ఆయన వారికి తెలిపారు. చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1999లో ఉత్తరాంధ్రకే చెందిన ప్రతిభాభారతికి స్పీకర్‌గా అవకాశం కల్పించిన విషయం విదితమే. ఇప్పుడు మరోసారి అదే ప్రాంతానికి చెందిన అయ్యన్నపాత్రుడికి ఆ పదవి దక్కనుంది.



## పోలవరంతో చంద్రబాబు తొలి పర్యటన షురూ

ఏపీ నూతన సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయి పర్యటనలకు శ్రీకారం చుడుతున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలి పర్యటనగా రేపు (జూన్ 17) పోలవరం వెళు తున్నారు. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ప్రతి సోమవారం నాడు పోలవరం పర్యటన గానీ, పోలవరంకు సంబంధించి సమీక్ష గానీ జరిగేవి. ఇప్పుడు కూడా అదే ఆనవాయతీ కొనసాగించాలని నిర్ణయించారు. రేపు సోమవారం ఉదయం 9.30 సీఎం చంద్రబాబు పోలవరం చేరుకోనున్నారు. ప్రాజెక్టులోని అన్ని విభాగాలను పరిశీలించి, పోలవర ప్రాజెక్టు అధికారులు, జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. పోలవరం ప్రాజెక్టు పనులను మళ్లీ పరుగులు తీయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.



## పుల్ల గంటి. జ్ఞానేశ్వర్ 14వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అన్నదానం



రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 16ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామపంచాయతీ వడ్డీ పల్లె వాస్తవ్యులుపుల్లగంటి అన్నపూర్ణ పుల్లగంటి గోపాల్ దంపతుల ముద్దుల కుమారుడు పుల్లగంటి జ్ఞానేశ్వర్ 14వ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వారి సోదరులు రవితేజ, వారి వదిన చంద్ర కుమారి, వారి సోదరిలు పవిత్ర, ప్రావణ్య, అవ్వ సుబ్బ లక్ష్మమ్మ తాత వెంకటసుబ్బయ్య, పెద్దనాన్న మస్తాన్, పెద్దమ్మ సుభాషిని, కుటుంబ సమేతంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం కాశీనగరం అప్పారావు సర్కిల్ ఓబులవారిపల్లి మండలం ప్రత్యేకంగా సందర్శించి నేడు జ్ఞానేశ్వర్ 14వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అన్నదానం వారి చేతుల మీదుగా ఉల్లగంటి వారి కుటుంబ సభ్యులు ఉదయం 12 .30 నిమిషాల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు చిన్నారులకు బాల బాలికలకు దివ్యాంగులకు వృద్ధులకు దారిన వెళ్లే బాటసారులకు దాదాపు 120 మందికి పైబడి ప్రత్యేక అన్నదానం పుల్లగంటి వారి కుటుంబ సభ్యులు వెంకటసుబ్బయ్య సుబ్బలక్ష్మమ్మ అవ్వ తాతల ద్వారా కుటుంబ సమేతంగా అందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఒక్కొక్కరు ఒక్కో రకమైన భోజనాలకు సంబంధించిన వంటలను వడ్డించారు జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు, వైస్ చైర్మన్ జీవనజ్యోతి, వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య, చరవాణి ఫేస్బుక్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ వాట్సాప్ గ్రూప్స్ పబ్లిసిటీ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు



## మైనారిటీ లకు తెలుగు దేశం పార్టీ అండగా వుంటుంది

జన సముద్రం న్యూస్,16 జూన్ ,అనంతపురం.13వ డివిజన్లో నివాసముంటున్న మైనారిటీ కుటుంబానికి చెందిన ఒక మహిళ యాక్సిడెంట్ ద్వారా వికలాంగురాలు అవ్వడంతో పాటు తన కుటుంబ సభ్యులైనటువంటి భర్తని పిల్లలని కోల్పోవడం చాలా విషాదమైన సంఘటన అందుకుగాను తక్షణమే స్పందించినటువంటి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్న గారు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాలు లక్ష్మీ నాయుడమ్మ, కురువ నారాయణస్వామి, రెంటాల శివ, అనిల్, రాజేష్, రంజిత్ తదితరులు పాల్గొనడం జరిగింది.





## ఎవరూ చేయని విధంగా.. రైల్వే కోడూర్ ని.. మాడ్రన్ టౌన్ గా అభివృద్ధి చేసి చూపిస్తా.

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎలక్షన్లో ఇచ్చిన హామీలను ఐదింటిమీద సంతకాలు చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది

### అభివృద్ధి అంటే ఈలా ఉంటుందా.. అనేటట్లుగా రైల్వే కోడూరు ని చేసి చూపిస్తా.! అంటున్న ఇంచార్జ్ ముక్కారూపానందరెడ్డి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 16 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబుల వారి పల్లి మండలం ముక్క వారి పల్లి గ్రామం లో తన ఇంటి వద్ద తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఇప్పుడు వరకు ఏ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఒకేసారి సంతకాలు పెట్టినట్టు చరిత్రలో లేదు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంపై మొదట ఐదు సంతకాలు పెట్టడం విశేషం అంటూ చెప్పుకొచ్చారు1, డీఎస్సీ పై మొదటి స్వంతకం2, ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేయడం3, పింఛన్లు పెంపిపోయి సంతకం చేయడం4, అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ పై సంతకం చేయడం5, నైపుణ్యం గణన పనుల (స్కిల్ సెన్సెస్) పై ఐదవ సంతకం మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం అభివృద్ధి గురించి చెబుతూ మన రైల్వే కోడూరు ని మోడరన్ టౌన్ గా అభివృద్ధి చేసి చూపిస్తానంటూ చెప్పుకొచ్చారు.. వచ్చిన ప్రతి ఒక్కరికి స్వీట్లు పంచిపెట్టడం జరిగినది..

# గుడివాడలో విద్యుత్ సమస్యలను త్వరగతిన పరిష్కరించాలి.....

# కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.16. ఏ శాఖ అధికారులైనా ప్రజల సమస్యల పరిష్కారానికి అంచనాల రూపొందించండి..... అవసరమైన ప్రభుత్వ శాఖ నుండి నిధులు తీసుకువచ్చి....సమస్యలను పరిష్కరిస్తా గుడివాడ నియోజకవర్గ విద్యుత్ శాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. గుడివాడ పట్టణంలోని శివారు కాలనిల్లో అవసరమైనచోట్ల.... స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలంటూ విద్యుత్ అధికారులకు చెప్పిన ఎమ్మెల్యే రాము. గుడివాడ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ సమస్యలను..... ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చిన అధికారులు. నియోజకవర్గంలో ప్రతి విద్యుత్ ఫోల్ పరిశీలించడంతో పాటు.... విద్యుత్ సమస్యల పూర్తి నివేదిక తనకు అందచేయాలన్న ఎమ్మెల్యే రాము. విద్యుత్ సమస్యల పరిష్కారానికి అంచనాలు రూపొందిస్తే.... నిధులు తీసుకువస్తానని అధికారులకు స్పష్టం చేసిన ఎమ్మెల్యే.గత రివ్యూ సమావేశంలో చర్చించిన పనుల పురోగతిపై.....అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే రాము. గుడివాడ హెడ్ వాటర్ వర్క్స్ కు వెళ్లే విద్యుత్ ప్రధాన లైనుకు....ఇంటర్ కనెక్షన్లు తొలగించామని.... ఇక వాటర్ వర్క్స్ వద్ద కరెంటు కోతలు ఉండవని ఎమ్మెల్యేకు వివరించిన అధికారులు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్ పాడైన స్ట్రీట్ లైట్ల స్థానంలో.... కొత్త లైట్లు ఏర్పాటు చేస్తాం. అధికారులు అంచనాల రూపొందించిన తర్వాత..... ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి.... అవసరమైన ప్రతి చోట కొత్త విద్యుత్ లైన్లు వేస్తాం. కొద్దిపాటి వర్షానికే ప్రజలు గంటల తరబడి విద్యుత్ కోతల సమస్యలు ఎదుర్కొంటున్నారు.... రానున్న రోజుల్లో



అనవసర విద్యుత్ కోతల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతాం. రివ్యూ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, విద్యుత్ శాఖ ఏడీలు వెంకటేశ్వరరావు,దశరథ్ , ఏఈలు సుబ్బారెడ్డి,బాను ప్రకాష్,ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు ఏర్పాటు

### పల్నాడు ప్రాంతంలో సాగు తాగు ప్రాజెక్టును అటకెక్కించిన పిన్నెల్లి

### రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటున్నావా పిన్నెల్లి : ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, జూన్ 16, పల్నాడు జిల్లా, మాచర్ల, వెల్దుర్తి.మాచర్ల నియోజకవర్గం లో సాగు త్రాగు ప్రాజెక్టులను తమ స్వార్థం కోసం అటకెక్కించిన ఘనత నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన పిన్నెల్లికే దక్కుతుందన్నారు. విజయోత్సవ ర్యాలీ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ పై నమ్మకం ఉంచి కనీవిని ఎరుగని రీతిలో భారీ మెజారిటీతో పట్టం కట్టారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సంక్షేమమే పరమావధిగా పని చేస్తామన్నారు. ప్రజలు వాస్తవాలు గ్రహించారని వారి ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేసి నిరుద్యోగుల కలలను సాకారం చేయనున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆస్తులను దోచుకునే విధంగా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేసి అన్నదాతల మోములో ఆనందాన్ని నింపారన్నారు. సామాజిక పెన్షన్లను 4000 రూపాయలు చేస్తూ మూడో సంతకం పెట్టి అవ్వ,తాతలకు నిరుపేద కుటుంబాలకు ఇంటికి పెద్దగా నిలిచాడు అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న యువకులలో నిరుద్యోగులలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారికి ఉపాధి కల్పించేందుకు స్కిల్ సెన్సెస్ పై సంతకం చేసి అభివృద్ధి బాటలకు మార్గం సుఖం చేశారని అన్నారు. ఎంతో మంది నిరుపేదల ఆకలిని తీర్చిన అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసివేసిందని వాటిని తిరిగి అందుబాటులోకి తెచ్చి పేదవారికి పట్టెలు అన్నం పెట్టే విధంగా తిరిగి పునః ప్రారంభించాలని ఐదో సంతకం చేశారని ఆయన అన్నారు. మాచర్ల పట్టణంలో రోజుకు వేలాది మంది మహిళలు వివిధ పనులు నిమిత్తం వస్తుంటారని వారి ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న పిన్నెల్లి సులభ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయకపోవడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు వెంటనే మాచర్ల పట్టణంలో మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు మరుగుదొడ్లు నిర్మాణాన్ని చేపడతామన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఎన్నికల్లో గెలవకపోతే రాజకీయాలనుండి శాశ్వతంగా తప్పుకుంటానంటూ శబదాలు చేసిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి మాటకి కట్టుబడి ఉంటారా మడమతిప్పి పిల్లి లాగా జారుకుంటారా అనేది వేచి చూద్దాం అన్నారు. మాచర్లను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అరాచక శక్తులకు చరమగీతం పాడుతామని ఏఏ శాఖలలో అవినీతికి పాల్పడ్డారు వాటిని తిరిగి కక్కిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో సాగు త్రాగునీరు ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు అలాగే కుడి కాలువ పరిధిలో వీలైనంత లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తామని అన్నారు. అందుబాటులోని వనరులు అందరికీ సమానంగా అందినప్పుడే సామాజిక న్యాయమని బస్సు యాత్ర ద్వారా సామాజిక న్యాయం రాదన్నారు. వనరులను కుల, జాతి, మత, రాజకీయ పార్టీలకతీతంగా అందరికీ అందించి తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయం అంటే చేసి చూపిస్తుందని అన్నారు.

# ఘనంగా గోకవరం టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ రాజు పుట్టినరోజు వేడుకలు

### ఆశీస్సులు అందజేసిన జ్యోతుల లక్ష్మి దేవి

### శుభాకాంక్షలు తెలిపిన అనీష్ నెహ్రూ



గోకవరం జన సముద్ర న్యూస్ జూన్ 16 టిడిపి యువ నాయకులు, గోకవరం మండల టిడిపి మీడియా కో-ఆర్డినేటర్, కృష్ణునిపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షులు కొంగరపు రాజు పుట్టినరోజు వేడుకలు తిరుమలాయపాలెం లో ఘనంగా నిర్వహించారు. జ్యోతుల లక్ష్మీ దేవి, ఆమె తనయుడు అనీష్ నెహ్రూ సమక్షంలో కేకు ను కట్ చేసి రాజు పుట్టినరోజు వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా జరిపారు . ఈ సందర్భంగా రాజుకు జ్యోతుల లక్ష్మీదేవి ఆశీస్సులు అందించారు. అనీష్ నెహ్రూ,టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా జ్యోతుల లక్ష్మీదేవి మాట్లాడుతూ నెహ్రూ కుటుంబం చేపట్టినటువంటి ప్రతీ కార్యక్రమంలో రాజు పాల్గొని తన సేవలను నెహ్రూ కుటుంబానికి అందించారని ఆమె అన్నారు.కష్టపడిన ప్రతీ ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందనని,ఇదేవిధంగా భవిష్యత్తులో రాజుకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఆమె అన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జ్యోతుల లక్ష్మి దేవి ఆమె తనయుడు అనీష్ నెహ్రూ సమక్షంలో పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పురంశెట్టి శివాజీ, వల్లేపల్లి సత్యనారాయణ,ఉండమట్ల దొరబాబు,కోన శివ నాయుడు, పోలి సత్యనారాయణ,కోడూరి సత్యనారాయణ, పెరుమళ్ళ సూర్య ప్రకాష్ రావు,కాకర విష్ణు, గంగిరెడ్ల దైవ ప్రసాదు, వాకాడ బుజ్జి, వాకాడ ప్రసాదు,శెనంశెట్టి శ్రీను, గొల్లపల్లి మహేష్,మేడి రాజు, తలాటి శివ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కల్కి అమ్మ భగవాన్ కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న జ్యోతుల లక్ష్మి దేవి

గోకవరం జన సముద్రం న్యూస్ జూన్ 16 గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో శ్రీ కల్కి అమ్మ భగవాన్ 13వ కల్యాణోత్సవం ఘనంగా జరిగింది.గ్రామంలో ఉన్నటువంటి అమ్మ భగవాన్ దేవాలయంలో కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. నెల రోజులపాటు జరిగే ఈ కళ్యాణ మహెూత్సవం మొదటి రోజున జ్యోతుల లక్ష్మీదేవి, ఆమె తనయుడు అనీష్ నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ ఈ కలియుగంలో మానవుని మనసులో ఉన్నటువంటి అశాంతిని పాలద్రోలి శాంతిని నెలకొల్పడమే శ్రీ కల్కి అమ్మ భగవాన్ ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. తిరుమలాయపాలెం గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఇక్కడకు రావడం జరిగిందని, కమిటీ వారు శ్రీ కల్కి అమ్మ భగవాన్ కళ్యాణ మహెూత్సవం ఎంతో భక్తి శ్రద్ధలతో జరిపించారని కమిటీ వారిని ఆమె కొనియాడారు.

## సీఎం పర్యటనకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు అధికారులకు జేసీ mla చిర్రి బాలరాజు



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు సందర్శనకు రేపు అనగా 17వ తేదీన సీఎం చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అధి కారులను ఆదేశించారు. ఆదివారం ఆయా ప్రాంతాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు కార్యాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. అన్ని పరిశీలించి, అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, బారికేడింగ్, వేసవి దృష్ట్యా తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని, హెలీఫ్యాడ్ ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎస్పీ మేరీ ప్రశాంతి, పి.ఓ యం. సూర్య తేజ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కారటం సాయి , కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ , మండల అధ్యక్షులు చిన్ని ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గంగన్న జాతరలో చిర్రి బాలరాజు



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం, పి. అంకంపాలెం పంచాయతీ లో 12 సంవత్సరాలకు ఒక్కసారి జరిగే గంగణమ్మ అమ్మవారి జాతర కు ముఖ్య అతిథిగా పోలవరం MLA శ్రీ చిర్రి బాలరాజు పాల్గొన్నారు. నూతనంగా అమ్మవారికి నిర్మించిన ఆలయం ప్రారంభించి, అమ్మవారి దర్శనం చేసి, భక్తులందరితో కలిసి మొక్కలు చెల్లించారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ, టీడీపీ పార్టీ, బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడుపాయల టెంపుల్‌లో ప్రైవేట్ వ్యక్తులదే రాజ్యం..??



## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల దేవస్థానం.. శివసత్తుల పూనకాలతో దద్దరిల్లిన ఏడుపాయల ప్రాంగణం..అమ్మవారిని దర్శించుకునేందుకు పొరుగు రాష్ట్రాల నుండి భారీగా భక్తులు



జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 21, (పాపన్నపేట ) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం ఆదివారం నాడు ఏడుపాయల ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది అమ్మవారిని దర్శించుకునేందుకు మహారాష్ట్ర, కర్ణాటక,సోలాపూర్, హైదరాబాద్ నుండే కాక భక్తులు భారీగా తరలివచ్చారు అనంతరం భక్తులు మంజీరా నదిలో పుణ్యస్నాలు ఆచరించి కోరికలు తీర్చే కొంగు బంగారం అయినా ఏడుపాయల వన దుర్గమ్మను భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు అనంతరం అమ్మవారికి భక్తులు బోనాలు, ఒడి బియ్యం, తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏడుపాయల పాలకమండలి తగు జాగ్రత్తలు తీసుకున్నారు అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై నేతృత్వంలో గట్టి బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏడుపాయల చైర్మన్ బాలా గౌడ్, ఆలయ అర్చకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కనీస సౌకర్యాలు లేవు భక్తుల ఆందోళన ఏడుపాయలకు ప్రతి ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది గా భక్తులు వస్తుంటారు భక్తులకు వసతి గృహాలు లేక చెట్ల కిందనే వండుకొని తినాల్సిన పరిస్థితి ఏర్పడిందని భక్తులు తెలిపారు

## వసతుల పేరుతో భక్తుల నిలువు దోపిడీ??

## :ఏడుపాయల టెంపుల్‌లో ప్రైవేట్ వ్యక్తులదే రాజ్యం.. వసతి పేరుతో భక్తుల నిలువు దోపిడీ??









ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గాభవానీ ఆలయానికి వెళ్లే భక్తులు దోపిడీకి గురవుతున్నారు. ఆలయంలో భక్తుల రద్దీకి సరిపడ వసతి, సౌకర్యాలు లేకపోవడంతో ప్రైవేటు వ్యక్తులు తాత్కాలిక సౌకర్యాలు కల్పిస్తూ పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు. ఆలయ అధికారులు వాళ్లకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి(గుడిలో దోపిడి ) తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద దేవస్థానంగా ప్రసిద్ధికెక్కింది ఏడుపాయల వన దుర్గాభవాని దేవాలయం మెదక్ జిల్లాలోని పాపన్నపేటపాపన్నపేట మండలం నాగసాన్ పల్లి గ్రామ పంచాయితీ పరిధిలో పచ్చని అడవి మధ్యలో సహజసిద్ధంగా ఉన్నటువంటి రాతి నిర్మాణాల మధ్య ఈ ఆలయం నిర్మించబడినది. శక్తిస్వరూపిణి కనకదుర్గకు అంకితమిచ్చిన దేవాలయం ప్రసిద్ధిగాంచింది. మంజీరానది ఏడు పాయలుగా విభజించి కొండల మధ్య ప్రవహిస్తూ ఉండటం వల్లనే ఈ దేవాలయానికి ఏడుపాయల వనదుర్గ భవానీ మాత ఆలయం అని పేరు వచ్చింది. భక్తులు అత్యంత మహిమాన్విత ప్రదేశంగా కొలిచే ఈ ఆలయంలో ఇప్పుడు ప్రైవేటు వ్యక్తుల దోపిడీ మరింత పెరిగిపోయింది. అమ్మవారి దర్శనం కోసం ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులతో నిత్యం దేవాలయం కళకళలాడుతూ ఉంటుంది.భక్తులకు అసౌకర్యం..ముఖ్యంగా ఆదివారం, మంగళవారం, శుక్రవారాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. భక్తులు సమర్పించే కానుకలతో పాటు మొక్కులు, తలనీల ద్వారా ఆలయానికి ఏటా సుమారు రూ. 4 కోట్ల నుంచి 5 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుంది. ఇంతటి విశిష్టత కలిగిన ఆలయంలో సరైన సౌకర్యాలు, భక్తులకు వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆదివారం వస్తే చాలు భక్తులు పడే ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉంటాయి. (గుడిలోనే దోపిడీ)వసతుల పేరుతో దోపిడీ ..సరైన టెంట్లు, షెడ్లు వేయకపోవడంతో ఆలయ ప్రాంగణంలోని చెట్ల నీడ, ఖాళీ స్థలాలే భక్తులకు దిక్కుగా మారుతున్నాయి. ఈ ఆలయ ప్రాంగణంలో చిన్నవి, పెద్దవి మొత్తం కలిపి 40 సత్రాలు ఉన్నాయి. అవన్నీ దాతలు నిర్మించినవే కావడం విశేషం. రోజు మాములుగా ఉండే ఆలయంలో ఆదివారం మాత్రం సత్రాలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. భక్తులు 2-3నెలల ముందే బుక్ చేసుకుంటారు. సత్రాల్లో రూమ్‌లు దొరకని భక్తులు కాళీ స్తలాల్లో టెంట్లు తీసుకొని వంట చేసుకొని అమ్మవారి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణమవుతారు.ప్రైవేట్ వ్యక్తులదే రాజ్యం..ఆలయ ప్రాంగణంలోని కాళీ స్తలాల్లో భక్తులు వేసుకునే టెంట్లకు ప్రైవేటు వ్యక్తులు పెద్ద మొత్తం డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక్కొక్కరి దగ్గర నుండి 1200-1300 రూపాయలు వసూలు చేస్తున్నారు. భక్తులు ఆరు బయట వంట-వార్పు చేసుకునే వాళ్ల దగ్గర డబ్బులు వసూలు చేసే వ్యక్తులు ఆలయ సిబ్బంది కాదు..గ్రామపంచాయితీ పరిధిలోని వ్యక్తులు కాదు. అంత పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించలేని భక్తులు చెట్ల కింద కాళీ స్తలాల్లో సేద తీరుతూ అక్కడే వంటా- వార్పు చేసుకుంటున్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పితృ దినోత్సవ వేడుకలు

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :16దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఉదయం 11 గంటలకు అంతర్జాతీయ ఫాదర్స్ డే సందర్భంగా అధ్యక్షుడు ఎన్ వి టీ ,పెన్షనర్స్ అధ్యక్షులు టి నరసింహ గారు మరియు సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ పితృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షుడు ఎన్ వి టీ మాట్లాడుతూ మన ఆశలే తన ఆయువుగా, మన గెలుపే తన లక్ష్యంగా, మన జీవితాన్ని నిలబెట్టేటందుకు మన కోసం నిత్యం శ్రమించే నిస్వార్థ శ్రామికుడు, మన తొలి స్నేహితుడు , నాన్నె నని, తనలో ఎంత బాధ ఉన్నా ఎన్ని కష్టాలు ఉన్నా ముఖమున చిరునవ్వు నవ్వుతూ తాను కొవ్వొత్తిలా కరిగిపోతూ, కుటుంబం కోసం నిత్యం త్యాగం చేసే గొప్ప వ్యక్తి నాన్నని. నాన్న మనసు మంచు కైనా చల్లనైనదని, మనకు మంచి చెడుల గురించి తెలియజేసి నడక నేర్పే వాడే నాన్నని, అలాంటి నాన్నని ప్రేమించండి. ఎందుకంటే మీ ముఖంలో చిరునవ్వు చూడడం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసేవాడే కన్నతండ్రిని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, పెన్షన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి గారు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్,%ఖ% పంతులు నాయక్, రాపోలు నిరంజన్ ,భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, బత్తుల అమర్ వైయస్ కరుణాకర్, డాన్స్ మాస్టర్



క్రాంతి, కరాటే మాస్టర్ శ్రీను, సింగర్ నల్ల నరసింహ, రాక్ స్టార్ రమేష్ ,డైరెక్టర్ వాసు, పులి కంటి భాస్కర్ ,లింగయ్య, యాదగిరి ,పెద్దలు ,చారి, శ్రీనివాసులు, బుచ్చయ్య, రాములు, జగదీష్, రాజకుమార్ ,డాన్స్ మాస్టర్ జగన్, బన్నీ, కెన్ని ,తపస్విని, సాయిప్రసాద్, అమ్ములు, వర్షిత, గౌతమి ,గణేష్, క్రీడాకారులు కళాకారులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### - తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి పట్టణంలోని రైతువేదికలో రైతుల మండల స్థాయి విస్తృత సమావేశంలో జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకట రెడ్డి పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ.. పంట విత్తె సమయం ఆసన్నమైన సందర్భంలో నాణ్యమైన విత్తనాలు సబ్సిడీ రూపంలో అందేలా చూడాలనీ కోరారు అదేవిధంగా నకిలీ విత్తనాలను ఎప్పటికప్పుడు అరికట్టాలని ధరణి సమస్యల్లో లోటుపాట్లను సవరించి రైతులకు కొత్త పాసుబుక్కులు వెంటనే మంజూరు చేయాలని తెల్పిన్నారు ప్రభుత్వం పంట రుణాలను సకాలంలో అందించాలని పూర్తి రుణమాఫీ చేయాలని గతంలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని పంట భీమా చెల్లించి రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లారైతు సంఘం నాయకులు నూనె శేఖర్, మండల సంఘం నాయకులు గుర్రం రమణారెడ్డి, గుర్రం రవీందర్ సత్తు తిరుపతి, పెద్ది వీరేషం, నిట్టు శ్రీనివాస్, పిట్టల వెంకటేష్, ధరవేణి మల్లేశం, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## చిగురు మామిడి మండల కేంద్రంలోనీ వివిధ గ్రామాల ప్రజలతో మంత్రి

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జూన్ 16:

హుస్నాబాద్ నియోజకవర్గంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు ఈ సందర్భంగాచిగురు మామిడి మండల కేంద్రంలోనీ వివిధ గ్రామాల ప్రజలతో మంత్రి ముచ్చటించడం జరిగింది గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు గ్రామ శాఖ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని గ్రామ ప్రజలకు మాట ఇచ్చారు.మండలంలో పదోవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ పలితాలు సాధించిన దాసరి సిరి వైష్ణవ్య కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కిరాణం జనరల్ స్టోర్ ను ప్రారంభించిన మైనంపల్లి శివంకు బాబు

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 16: జూన్ వినాయక నగర్ డివిజన్ పరిధిలోని వాజ్పేయి నగర్ లో కిరాణం జనరల్ స్టోర్ ను మైనంపల్లి శివంకు బాబు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రభావతి, నాయకులు సాయి కిషోర్, ఎస్ ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, ఇందిరా ప్రియదర్శిని, అర్వరాజు, సానాది శంకర్, పిట్టల నాగరాజు, మైథిలి, రఘు, సాయి కుమార్, సుధా, తదితరులు పాల్గొన్నారు,




## బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## పట్టణ ముస్లిం సోదరులతో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఎస్సై రాజు

జనసముద్రం జూన్ 16: డిండి:- బక్రీద్ పండుగ సందర్భంగా నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆదివారం స్థానిక ముస్లిం సోదరులతో ఎస్సై రాజు శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ బక్రీద్ పండుగను ముస్లింలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ముస్లింలు-హిందువులు ఐక్య మత్యంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వంలా,హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నిదానంతో కలిసిమెలిసి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఉమర్,గౌరవ అధ్యక్షులు మహమ్మద్ రషీద్,షేక్ ఇస్మాయిల్,మహ్మద్ అబ్దుల్ కలీం,మహమ్మద్ ఖయ్యూమ్,షేక్ చాంద్ పాషా,మహమ్మద్ షబ్బీర్,మహమ్మద్ కరీం, మహమ్మద్ అబ్దుల్లా,మహమ్మద్ మైనోద్దీన్,షేక్ నసీర్,మహమ్మద్ ఫసీన్,మహమ్మద్ బాసిద్,మహమ్మద్ బాబా,మహమ్మద్ రహమాన్,మహమ్మద్ జాఫర్,పోలీస్ పాల్గొన్నారు



## ఏఆర్ ఆటో మొబైల్ షాపును ప్రారంభించిన

## బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:16 దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ ఆటోమొబైల్ షాప్ ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ .....యువత స్వయం శక్తితో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. యువత చేతులలో దేశ భవిష్యత్ ఉందని ఆయన అన్నారు. యువతకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, రాజినేని వెంకటేశ్వరరావు,ఉప్పుగంటి ప్రశాంత్ రావు,రాఘవాచారి, దొంతినేని యాదగిరిరావు (క్యాటరింగ్), సూరి, కడారి సైదులు,అబ్దుల్లా షాప్ ఓనర్ కాలం జాన్ రెడ్డి, ఉన్నారు.



## సీఎం చంద్రబాబు పర్యటన దృష్ట్యా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి. డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా. టౌన్ రిపోర్టర్ జూన్ 16. సీఎం చంద్రబాబు పర్యటనలో లైవ్ శానిటేషన్ అమలు రంగంలోకి 150 మంది పారిశుధ్య కార్మికులు 80 మంది సిబ్బందిపోలవరం :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ సందర్శించనున్న సందర్భంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టమని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్బంగా 'లైవ్ శానిటేషన్' అమలులోకి తెస్తున్నట్లు డీపీఓ చెప్పారు. సందర్భంగా 150 మంది శానిటేషన్ కార్మికులను పారిశుధ్య కార్యక్రమాలకు వినియోగించగా 80 మంది పంచాయతీ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని అన్నారు. గూటాల, పట్టిసీమ, పోలవరం గ్రామ పంచాయతీలలో చంద్రబాబు పర్యటన దృష్ట్యా పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.





## ఘనంగా పిట్టల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.16,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కాంగ్రెస్ నాయకులు పిట్టల శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో బీబీనగర్ మండల్ జెడ్పిటిసి గోలి ప్రణిత పింగల్ రెడ్డి పాల్గొని కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ ఉపసర్పంచ్ దస్తగిరి,రఘు,మోహిన్,నరేందర్,ఉప్పలయ్య,సుధాకర్,రామాంజి,వెంకటేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





### శ్రీ గాయత్రి టెక్నో( ది ఇంగ్లీష్ మోడల్) స్కూల్ ప్రారంభోత్సవం.

జన సముద్రం న్యూస్ జూలై 16 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధం పల్లి గ్రామంలో శ్రీ గాయత్రి టెక్నో (ఇంగ్లీష్ మోడల్) స్కూల్ ప్రారంభోత్సవం. అనుభవజ్ఞులైన టీచర్స్ తో క్లాసులు ప్రారంభోత్సవం జరిగింది. బయ్యారం ఎస్సై ఉపేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది స్కూల్ కరస్పాండెంట్ రాజశేఖర్ టీచింగ్ లో ఎంతో అనుభవం కలిగిన వారు ఈ కార్యక్రమంలో రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన ఎడ్యుకేషన్ నేర్పిస్తామని పిల్లల భవిష్యత్తు ధ్యేయంగా పనిచేస్తామని అనుభవజ్ఞులైన టీచర్స్ బోధన చేయిస్తామని ఎడ్యుకేషన్ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా పనిచేస్తామని మాట్లాడారు. స్కూలు ప్రారంభోత్సవంలో స్కూల్ యాజమాన్యం టీచర్స్ స్కూల్ పిల్లలు సుమారుగా 140 మెంబర్స్ స్కూల్ ఓపెనింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ బి రాజశేఖర్ ఎన్ సంధ్య దీపిక మంజుల ఎం రాము సిహెచ్ జీవిత స్కూలు స్టూడెంట్స్ టీచర్స్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



### కమ్యూనిటీ పోలీస్ లో భాగంగా

### క్రికెట్ వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన ఎస్ఐ తిరుమల

జనసముద్రం ప్రతినిధి , జూన్ 16, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల యువత క్రీడల పట్ల చదువు పట్ల మక్కువ పెంచుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మాదారం ఎస్సై తిరుమల అన్నారు. మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదారం టౌన్షిప్ , నర్సాపూర్ మరియు సమీప గూడెం గ్రామాల యువకులకు , రామగుండం సిపి ఆదేశాల మేరకు, కమ్యునిటి పోలీస్ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ మరియు మాదారం టౌన్షిప్ లలో క్రికెట్ కిట్లను, మరియు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాదారం ఎస్ఐ తిరుమల మాట్లాడుతూ.....దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత,యువత తలుచుకుంటే ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను,అధిరోహించవచ్చు అంతటి శక్తి యువతకి ఉంది అన్నారు. క్రీడలు ఆడడంతో శరీరానికి వ్యాయామం అవుతుందని ,విద్యార్థులు యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉదయం వ్యాయామం చేయాలి, ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు.యువకులు, గంజాయి, జూదం వంటి చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు వెళ్లకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు. మీ గ్రామాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని, అసాంఘిక శక్తుల గురించి ఎటువంటి సమాచారమైనా డయల్ 100 ద్వారా పోలీసుల కు అందించాలని యువకులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లేష్,రమేష్ పాల్గొన్నారు.



### జేష్ఠ శుద్ధ ఏకాదశి నిర్మల ఏకాదశిని గాయత్రీ మాత జయంతిని

### మన దేశ సంక్షేమం కోసం భక్తి శ్రద్ధలతో జరుపుకుందాం.

జన సముద్రం జూన్ 16 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

17–జూన్–2024 , సోమవారం, జ్యేష్ట శుద్ధ ఏకాదశి, నిర్జల ఏకాదశి ని "గాయత్రి జయంతి""'గా దేశమంతటా జరుపు కుంటారు.బ్రహ్మర్షి విశ్వామిత్రుడు గాయత్రి మంత్రాన్ని దర్శించి ప్రపంచానికి పరిచయం చేసిన పండుగరోజు, మరియు గాయత్రి మాత జన్మదినం గా అందరం ఆనందోత్సాహాలతో గాయత్రి జయంతి ని జరుపుకుంటాము.గాయత్రి మాతను వేద మాత, జ్ఞాన గంగోత్రి, సంస్కృత జననీ, ఆత్మ బల అధిస్టాత్రి అని అంటారు. ఇది గురు మంత్రము, భారతీయ దర్మానుయాయులకు ఇది ఉపాసనా మంత్రము. ఈ జ్ఞాన విజ్ఞానాల దేవి గాయత్రి. ఆమె జన్మ దిన మైన గాయత్రి జయంతి భారతీయులకు ఎంతో పర్వదినము. గాయత్రి జయంతి నాడు భక్తి శ్రద్ధలతో గాయత్రి మాతను ఉపాసిస్తారు. ద్విజులు సహస్ర గాయత్రి మంత్ర జపం సమర్పిస్తారు.సర్వేజనా సుఖినోభవంతు అని కోరుకునే భారతీయ సమాజం ఎంతో ఉన్నతమైనది. మన దేశ ఔన్నత్యం కోసం వేద మాత గాయత్రి జయంతి నాడు నిస్వార్ధంగా సర్వజనుల సుఖ సౌఖ్యాలను కోరుకునే బ్రాహ్మణ సమాజంగాయత్రి మాతను ప్రత్యేకంగాపూజించి మన భారత భూమి అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా గాయత్రీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించాలనిగాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ కార్యదర్శి శ్రీమాన్ రామాచార్యులు, గాయత్రి ఉపాసన సంస్థ అధ్యక్షులు బ్రహ్మశ్రీమహావాది. వినోద్ కుమార్ లు విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలం

### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారానికి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న ప్రజా సమస్యలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనేక హామీలతో అధికారానికి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క సమస్యను కూడా పూర్తిస్థాయిలో పరిష్కరించకుండా మాయ మాటలతో కాలం గడుపుతున్న ప్రభుత్వం ముఖ్యంగా రైతుల ధరణి సమస్యతో చాలామంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు రాక ఆందోళన పడుతుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం మాటలే తప్ప ఆచరణలు అమలు కనబడుటలేదు ఆరు గ్యారంటీలో ఒకటైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తాం అని చెప్పినటువంటి ప్రభుత్వం అనేక ప్రభుత్వ పాఠశాలల గదులను పరిశుభ్రపరిచే స్వీపర్లు లేక అటెండర్లు లేక అనేక పాఠశాలలు ఉన్నాయి అసలు అటెండర్లు ఉన్నారా లేరా విషయాన్ని ఉన్నత అధికారులతో సమీక్ష జరపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది తక్షణమే అటెండర్లు లేనటువంటి పాఠశాలలో అటెండర్లను భర్తీ చేయాలి పాఠ్యపుస్తకాలు పంపిణీలో మాజీ ముఖ్యమంత్రి మాజీ విద్యా శాఖ మంత్రి ఫోటోలు ఉన్నటువంటి పుస్తకాలను తనిఖీ చేయకుండా పంపిణీ చేయడంలో విద్యార్థులపై ఎంత ప్రేమ ఉందో రాష్ట్ర ప్రజలకు కనబడుతుంది గత ప్రభుత్వం పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేసిన వాటిని ఆలస్యం చేయకుండా తక్షణమే పంపిణీ పంపిణీ చేయాలి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను పూర్తిస్థాయిలోనెరవేర్చాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ప్రభుత్వం డిమాండ్ చేశారు


# గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలి

### సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్..

దామరచర్ల మండలం.జూన్ 16.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్,సీఐటీయు పార్టీ ఆఫీసులో సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు,అనంతరం సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత 6 నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడం సమంజసం కాదని అన్నారు,అలాగే కార్మికులకు సబ్బులు,యూనిఫాం తదితర సౌకర్యాలను కూడా కల్పించడం లేదు ఇట్టి విషయమై పెద్ద ఎత్తున ఉద్యమించి జూన్ 17వ తారీకు నుంచి ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నా చేసి వినతి పత్రాలు ఇస్తామని తెలిపారు,అదేవిధంగా 22వ తారీకు మండలాల ఎంపీటీసీ,జడ్పిటిసి లకు వినతి పత్రాలు ఇస్తామని జూన్ 25,26 తేదీలలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జులై మొదటి వారంలో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు,ఇట్టి ధర్నాలలో కార్మిక సోదరులు అందరూ పాల్గొని మన గోడు వెళ్ళబోసుకునే ప్రయత్నం చేయాలని ఇట్టి కార్యక్రమాలు అన్నింటికి అన్ని గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున సమస్యల పరిష్కారం కొరకు కదిలి వచ్చి ఇట్టి




కార్యాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,ఇట్టి సమావేశంలో గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు వాడపల్లి శ్రీరాములు,జిల్లా కమిటీ సభ్యులు ఏ సైదులు,వట్టపు గురవయ్య,జహీర్ మరియు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.




### క్యూ3తో పోలిస్తే తగ్గిన జీడీపీ

న్యూఢిల్లీ: దేశ జీడీపీ గణాంకాలు ఈ జనవరి–మార్చి త్రైమాసికంలో నిరాశపర్చాయి. అంతకుముందు త్రైమాసికం అక్టోబర్–డిసెంబర్‌లో 8.6 శాతంగా ఉంటే.. ఈసారి మాత్రం 7.8 శాతానికే పరిమితమయ్యాయి. జూలై–సెప్టెంబర్‌లో 8.1 శాతంగా, ఏప్రిల్–జూన్‌లో 8.2 శాతంగా ఉండటంతో.. గత ఆర్థిక సంవత్సరం (2023–24) మొత్తం 4 త్రైమాసికాల్లో చివరి త్రైమాసికంలోనే 8 శాతం దిగువన వృద్ధి నమోదైనట్టైంది. ఈ మేరకు జాతీయ గణాంకాల కార్యాలయం శుక్రవారం తెలియజేసింది. గత ఆర్థిక సంవత్సరం జీడీపీ 8.2 శాతంగా ఉన్నది. అంతకుముందు 2022–23లో ఇది 7 శాతం..

**వ్యవసాయం దిగాలుగా..**

దేశంలో ఎంతోమందికి జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగం దిగాలు పడింది. జనవరి–మార్చిలో వ్యవసాయ రంగ వృద్ధి 0.6 శాతం పడిపోయింది. గతంలో ఇది 7.6 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో కేంద్ర ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమన్న విమర్శలు ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి. మోదీ సర్కారు వ్యవసాయ రంగానికి తగినంత ప్రాధాన్యతనివ్వడం లేదని వ్యవసాయ, దాని ఆధారిత పరిశ్రమ వర్గాలు ఒకింత అసహనం వెలిబుచ్చుతున్నాయి.

**ద్రవ్యలోటు 5.6 శాతం**

గత ఆర్థిక సంవత్సరం (2023–24) కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు.. దేశ జీడీపీలో 5.6 శాతంగా నమోదైంది. ఈ మేరకు శుక్రవారం కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (సీజీఏ) విడుదల చేసిన గణాంకాలు చెప్తున్నాయి. ప్రభుత్వ ఆదాయం కన్నా, వ్యయం ఎక్కువగా ఉన్నప్పుడు ఆ వ్యత్యాసాన్నే ద్రవ్యలోటుగా పరిగణిస్తామన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆదాయ–వ్యయాల మధ్య తేడా రూ.16.53 లక్షల కోట్లుగా ఉన్నది. ఇది జీడీపీలో 5.63 శాతానికి సమానం. 2022–23 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు జీడీపీలో 8.2 శాతంగా ఉన్నది. కాగా, ఈసారి నికర పన్ను వసూళ్లు రూ.23.26 లక్షల కోట్లుగా ఉన్నాయి.

### ఫస్ట్‌టైమ్.. 100 టన్నుల బంగారం తరలింపు

యూకే నుంచి టన్నులకొద్దీ బంగారాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత్‌కు తీసుకొచ్చింది. 1991 తరువాత మొదటిసారిగా యూకే నుంచి 100 టన్నుల బంగారాన్ని దేశంలోని తన వాల్ట్‌లకు తరలించింది. ఆర్బీఐ బంగారు నిల్వలలో సగానికి పైగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వద్ద సురక్షితమైన కస్టడీలో ఉన్నాయి. మూడింట ఒక వంతు బంగారాన్ని మాత్రం దేశీయంగా నిల్వ చేస్తారు. బంగారం తరలింపునకు ఆర్బీఐ తీసుకున్న ఈ చర్యతో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు చెల్లించే నిల్వ ఖర్చులు ఆదా కానున్నాయి.



ఆర్బీఐ వార్షిక గణాంకాల ప్రకారం.. 2024 మార్చి 31 నాటికి విదేశీ మారకద్రవ్య నిల్వల్లో భాగంగా 822.10 టన్నుల బంగారం కేంద్ర బ్యాంక్ వద్ద ఉంది. అంతక్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన 794.63 టన్నులతో పోలిస్తే ఇది అధికం.బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి 1991 జూలైలో ఆర్బీఐ 46.91 టన్నుల బంగారాన్ని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఆఫ్ జపాన్ వద్ద తాకట్టు పెట్టి 400 మిలియన్ డాలర్లను సమీకరించింది. 15 ఏళ్ల క్రితం అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి ఆర్బీఐ 200 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది.

# లక్ష కిలోల బంగారం

### ఇంగ్లాండ్ నుంచి భారత్‌కు తరలించిన ఆర్బీఐ

ముంబై: ఇంగ్లాండ్ నుంచి 100 మెట్రిక్ టన్నుల బంగారాన్ని భారత్‌కు తీసుకొచ్చింది రిజర్వుబ్యాంక్. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఇంతటి విలువైన పుత్తడిని ఒకే ఏడాది తీసుకురావడం విశేషం. 1991 తర్వాత ఇంతటి స్థాయిలో బంగారాన్ని తరలించడం కూడా ఇదే తొలిసారి. ఆర్థిక సంక్షోభం కారణంగా గతంలో భారత్ పెద్ద ఎత్తున బంగారాన్ని విదేశాల్లో తనఖా పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుంటంతో విదేశాల్లో తనఖా పెట్టిన బంగారాన్ని తిరిగి తీసుకోస్తున్నది రిజర్వు బ్యాంక్. దీంట్లోభాగంగా 2023–24లో ఇంత పెద్ద మొత్తంలో పుత్తడిని తీసుకొచ్చింది. అలాగే అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరుగుతుండటంతో గతేడాది కొత్తగా 27.46 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీంతో ప్రస్తుతం సెంట్రల్ బ్యాంక్ వద్ద 822 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు ఉండగా, వీటిలో సగానికి పైగా 413.79 టన్నులు విదేశాల్లో నిల్వ ఉంచింది. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రిజర్వు బ్యాంక్ విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లో చాలా దేశాలకు చెందిన కేంద్ర




బ్యాంకులు తమ బంగారాన్ని నిల్వ చేస్తుంటాయి. ఇదే క్రమంలో భారత్ సైతం అక్కడ పెద్ద మొత్తంలో పసిడిని నిల్వవుంచింది. 2009లో అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి కొనుగోలు చేసిన 200 టన్నుల బంగారాన్ని విదేశాల్లో ఉన్న సెంట్రల్ బ్యాంక్‌ల్లో దాచిపెట్టింది. మరోవైపు, బంగారం తీసుకు రావడం వల్ల భారత్‌కు ఒరిగేదేమి లేదని, దేశీయ ఆర్థిక వ్యవస్థలో ఎలాంటి మార్పులు జరిగే అవకాశాలు లేవని కాంగ్రెస్ ప్రతినిధి చిదంబరం విమర్శించారు.

# రిటైర్మెంట్‌కు ఏది ఉత్తమం!

మనలో చాలామంది పదవీ విరమణ తర్వాత ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు.. ముందుగానే రిటైర్మెంట్ ప్రణాళికల్ని వేస్తూంటారు. కానీ ఇందుకు ఏ మార్గాన్ని ఎంచుకోవాలో మాత్రం తెలియక సతమతమవుతూంటారు. అలాంటివారిలో ఎక్కువమంది పీపీఎఫ్, ఈపీఎఫ్, ఎన్‌పీఎస్‌ల్లో దేన్ని ఎంచుకుంటే మెరుగైన రాబడుల్ని పొందవచ్చో తెలియక ఇబ్బంది పడుతూండటం కనిపిస్తుంది. అయితే 2009లో సాధారణ ప్రజానీకానికి సైతం అందుబాటులోకి వచ్చిన పెట్టుబడి సాధనం ఎన్‌పీఎస్ ఆకర్షణీయమని చెప్పుకోవచ్చు.




**నేషనల్ పెన్షన్ స్కీం**

ఎన్‌పీఎస్ అనేది ఓ ప్రభుత్వ స్పాన్సర్డ్ పెన్షన్ స్కీం. పదవీ విరమణ తర్వాత ఆదాయాన్ని అందిస్తుంది. ఈక్విటీ, కార్పొరేట్ బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు ఇలా మనం ఎంచుకున్న పెట్టుబడి మార్గాన్నిబట్టి వివిధ స్థాయిల్లో రాబడులు పొందవచ్చు. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ, 80సీసీడీ కింద పన్ను ప్రయోజనాలనూ అందుకోవచ్చు.

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్**

పీపీఎఫ్ అనేది ప్రభుత్వ దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. 15 ఏండ్ల మెచ్యూరిటీ వ్యవధితో, నిర్ధిష్ట రాబడులను అందిస్తుంది. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్ విరాళాలకు పన్ను మినహాయింపులు వర్తిస్తాయి. ఏటా రూ.1.5 లక్షలదాకా పెట్టుబడులపై పన్ను మినహాయింపుంటుంది. ఇక ఐదేండ్లు పూర్తయితే అవసరముంటే పీపీఎఫ్ ఖాతాల నుంచి కొంత నగదునూ ఉపసంహరించుకోవచ్చు.

**ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్**

ఈపీఎఫ్ అనేది రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీం. వేతన జీవులకు ఇది ఎంతో పరిచయమున్న పథకం. ఇందులోకి అటు ఉద్యోగి, ఇటు సంస్థ నుంచి నెలనెలా కొంత నగదు మొత్తాలు వెళ్తాయి. వీటిపై స్థిరమైన వడ్డీరేటు ఉంటుంది. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపులుంటాయి. ఏటా రూ.2.5 లక్షల వరకు పెట్టుబడులపై పన్ను ప్రోత్సాహకాలు లభిస్తాయి. పీఎఫ్ ఖాతాల నుంచి విద్య, గృహ, వైద్య అవసరాలకు నగదును ఉపసంహరించుకోవచ్చు.

**చరిత్ర ఇలా..**

ఎన్‌పీఎస్‌తో పోల్చితే పీపీఎఫ్, ఈపీఎఫ్‌లకు ఏండ్ల తరబడి చరిత్ర ఉన్నది. ఎప్పట్నుంచో పీపీఎఫ్, ఈపీఎఫ్‌లు పెట్టుబడి సాధనాలుగా ఉంటున్నాయి. వాటికి సురక్షితమైన పెట్టుబడులు, స్థిరమైన రాబడుల ముద్రపడింది. ఇవి రుణ సాధనాల్లో పెట్టుబడులు పెడుతాయి. అయితే నేటి యువతరంలో ఎన్‌పీఎస్ పెట్టుబడులు ఎంతో ప్రాచుర్యాన్ని పొందుతున్నాయి. కారణం ఇవి స్టాక్ మార్కెట్ రిలేటెడ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌గా ఉన్నాయి. దీంతో రాబడులు అధికంగా, ఆకర్షణీయంగా ఉంటున్నాయి. ఇక కేవలం 25 శాతం ఈక్విటీ కేటాయింపులతో గడిచిన 15 ఏండ్లలో పీపీఎఫ్, ఈపీఎఫ్ కన్నా ఎక్కువ మొత్తంలో ఎన్‌పీఎస్‌లో రాబడుల్ని ఇన్వెస్టర్లు అందుకున్నట్టు గణాంకాలు సైతం చెప్తున్నాయి.

**వ్యత్యాసం..**

పీపీఎఫ్: నిర్ధిష్ట రిటర్నులుంటాయి. పన్ను ప్రయోజనాలు, స్వల్ప మొత్తాల ఉపసంహరణలకు వీలున్నది. సురక్షిత పెట్టుబడులను కోరుకునేవారికి ఇవి ఉత్తమం.

ఈపీఎఫ్: మీరు ఉద్యోగులైతే మీ జీతాల్లో నుంచే ఆటోమేటిగ్గా నగదు మొత్తాలను తీసుకోవడం జరుగుతుంది. ఇందులో పొదుపునకు గ్యారంటీడ్ రిటర్న్స్, పన్ను ప్రయోజనాలుంటాయి.

ఎన్‌పీఎస్: ఈక్విటీ ఆప్షన్ల వల్ల అధిక రిటర్న్స్‌కు వీలున్నది. మీరు ఎంచుకునే పెట్టుబడులనుబట్టి అదనపు పన్ను ప్రయోజనాలు, ఫ్లెక్సిబులిటీ ఉంటుంది. అయితే మార్కెట్ రిస్క్‌కు లోబడి పెట్టుబడులుంటాయి. రిటైర్మెంట్‌కు ముందు ఉపసంహరణ ఆప్షన్లూ పరిమితంగానే ఉంటాయి. అయినప్పటికీ ఐటీ చట్టంలోని సెక్షన్ 80 సీసీడీ (1బీ) కింద పన్ను చెల్లింపుల్లో అదనంగా రూ.50,000 వరకు క్లెయిం చేసుకునే వెసులుబాటున్నది. ఇది పీపీఎఫ్, ఈపీఎఫ్‌ల్లో లభిస్తున్న రూ.1.5 లక్షలకు అదనం. ఇక ఆటోమేటిక్ రీబ్యాలెన్సింగ్ సదుపాయం కూడా ఉన్నది.

**చివరగా..**

మార్కెట్ రిస్క్‌లతో ఎన్‌పీఎస్ పెట్టుబడులు ముడిపడి ఉంటాయి. కాబట్టి నిపుణుల సలహాతో ముందుకెళ్తే మరింత ప్రయోజనాలను ఇన్వెస్టర్లు అందుకునే వీలున్నది.

**ఇదీ సంగతి..**

మీకు 30 ఏండ్లనుకుందాం. మరో 30 ఏండ్లకు రిటైర్మెంట్ వయసు వస్తుంది. ఈ సమయంలో మీ పదవీ విరమణ నిధి కోసం పీపీఎఫ్, ఈపీఎఫ్ కంటే ఎన్‌పీఎస్ ఉత్తమమైనదని చెప్పవచ్చు. స్టాక్ మార్కెట్లలో స్వల్పకాలిక పెట్టుబడుల కన్నా, దీర్ఘకాలిక పెట్టుబడులే లాభదాయకంగా ఉంటాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీలు), బాండ్ల కన్నా ఎక్కువ ప్రయోజనాన్ని పొందవచ్చు.

ఉదాహరణకు: ఏటా లక్ష రూపాయలను మీరు పెట్టుబడిగా పెట్టారనుకుందాం. పీపీఎఫ్/ఈపీఎఫ్ (ఫిక్స్‌డ్ రిటర్న్స్)లోనైతే 7.1 శాతం, 8.15 శాతం చొప్పున వడ్డీ వస్తుంది. దాంతో 30 ఏండ్ల తర్వాత దాదాపు రూ.94 లక్షలను అదనంగా పొందవచ్చు. వార్షిక చక్రవడ్డీ లాభాన్ని అందుకోవచ్చు. ఎన్‌పీఎస్ (ఈక్విటీతో)లోనైతే సగటున 10 శాతం రిటర్న్స్‌ను అంచనా వేయవచ్చు. 30 ఏండ్ల తర్వాత గరిష్ఠంగా రూ.3.43 కోట్లను అందుకునే అవకాశాలున్నాయి. వార్షిక చక్రవృద్ధిని అధికంగా చూడవచ్చు. దీంతో రిటైర్మెంట్ కార్పస్‌కు ఎన్‌పీఎస్ లాభదాయకమైనదని భావించవచ్చు.

## నగల దుకాణంలో కట్టల ?
## కొద్దీ.. కోట్లాది నగదు!

మహారాష్ట్రలోని నాసిక్‌లో ఓ నగల దుకాణంలో ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు నిర్వహించిన దాడుల్లో కట్టల కొద్దీ కోట్లాది రూపాయల నగదు పట్టుబడింది. స్థానిక సురానా జ్యువెలర్స్ యజమాని అప్రకటిత లావాదేవీలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ ఆదివారం దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో సుమారు రూ.26 కోట్ల నగదు, రూ.90 కోట్ల విలువైన లెక్కల్లో చూపని ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐటీ శాఖ అధికారులు తెలిపారు.ఆదాయపు పన్ను శాఖ వివిధ బృందాలను ఏర్పాటు చేసి ఈ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. జ్యువెలర్స్ యజమాని కుటుంబ సభ్యుల ఇళ్లలో కూడా సోదాలు జరిగినట్లు సమాచారం. ఓ బులియన్ ట్రేడర్ వద్ద ఇంత పెద్ద మొత్తంలో నగదు, ఆస్తులు లభించడం చర్చలకు దారితీసింది. ప్రస్తుతం ఆ వ్యాపారి సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.మహారాష్ట్రలో గత కొన్ని రోజులుగా ఆదాయపు పన్ను శాఖ గట్టి నిఘా పెట్టింది. ఇటీవల నాందేడ్ లో రూ.170 కోట్ల విలువైన లెక్కల్లోకి రాని ఆస్తులను సీజ్ చేసింది. తరువాత తాజాగా నాసిక్‌లో ఈ దాడులు నిర్వహించింది. ఆదాయపు పన్ను శాఖ తీసుకున్న ఈ చర్య మహారాష్ట్రలో కలకలం రేపింది. ఈ నోట్లను లెక్కించడానికి ఆదాయపు పన్ను శాఖకు చాలా గంటల సమయం పట్టింది. దీని కోసం పలు బృందాలను పిలిపించగా ఆ తర్వాత బయటకు వచ్చిన గణాంకాలు దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి.






## లాభాల స్వీకరణకు అవకాశం

మార్కెట్‌పల్స్‌జి

గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను అందుకున్నాయి. ఆటుపోట్ల నడుమ మదుపరులు పెట్టుబడులకే మొగ్గారు. దీంతో అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు ఎగబాకి 75,410.39 వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 455.10 పాయింట్లు అందుకుని 22,957.10 దగ్గర నిలిచింది. ఈ క్రమంలో సూచీలు దాదాపు ఆల్‌టైమ్ హైల్లో ఉన్నందున ఇన్వెస్టర్లు పెట్టుబడుల ఉపసంహరణ దిశగా అడుగులు వేసేందుకు ఆస్కారమున్నది. ఇప్పటిదాకా వచ్చిన లాభాలను ఒడిసి పట్టుకునేందుకు ఈ వారం అమ్మకాలకు దిగవచ్చున్న అంచనాలు మెజారిటీ నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ సరళి.. మార్కెట్ ట్రేడింగ్‌ను ఇతర అంశాల కంటే ఎక్కువగా ప్రభావితం చేయవచ్చు. ఫలితంగా కొత్తగా పెట్టుబడులు పెట్టాలనుకునేవారు వేచిచూసే ధోరణిని అవలంభించవచ్చు. అయినప్పటికీ ఆయా రంగాల షేర్లలో పెట్టుబడులకూ దిగే వీలున్నదని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు.ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు ఎప్పట్లాగే ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 22,700 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,500 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 23,300–23,500 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

## ఆ దేశానికి వెళ్లొద్దు.. అమెరికా హెచ్చరిక

వెనిజులా దేశ సందర్శనకు ఎవరూ వెళ్లొద్దని అమెరికా తమ పౌరులను హెచ్చరించింది. పౌర అశాంతి, నియంతృత్వం వైపు పయనించడం, నిరంతర ఉగ్రవాద బెదిరింపులు, అమెరికా వ్యతిరేక సెంటిమెంట్ పెరుగుతన్న నేపథ్యంలో వెనిజులా సందర్శన విషయంలో అమెరికా అత్యున్నత స్థాయి ప్రయాణ సలహాను మరోసారి జారీ చేసింది. వెనిజులా సందర్శనలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే తాము ఏమీ చేయలేమని అమెరికా పౌరులను ఆ దేశ ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నారు. అక్కడ పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని, తప్పనిసరై వెనిజులాను సందర్శించాలనుకునేవారు తమ కుటుంబ సభ్యులు, కావాల్సినవారితో 'ప్రూఫ్ ఆఫ్ లైఫ్' ప్రోటోకాల్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నాన్నారు. ఎవరైనా కిడ్నాప్, అపహరణ లేదా నిర్బంధానికి గురైనప్పుడు ఆ వ్యక్తి ఇంకా జీవించి ఉన్నాడా లేదా అని ధ్రువీకరించుకునేందుకు పాటించే ప్రక్రియే ఈ ప్రూఫ్ ఆఫ్ లైఫ్ ప్రోటోకాల్. వెనిజులాలో అమెరికా పౌరులను అక్రమంగా నిర్బంధించే ప్రమాదం ఉందని, అక్కడి భద్రతా దళాలు అమెరికా పౌరులను ఐదేళ్ల వరకు నిర్బంధించాయని విదేశాంగ శాఖ తెలిపింది.విస్తారమైన కరేబియన్ సముద్రతీరానికి, సుందరమైన ద్వీపాలకు వెనిజులా ప్రసిద్ధి. ఒకప్పుడు ఏటా లక్షలాది అమెరికన్ పర్యాటకులు ఈ దేశాన్ని సందర్శించేవారు.



## ఒక్క చూపుకే ఫిదా చేస్తున్న 'బీఎండబ్ల్యూ ఆర్20'

ప్రముఖ బైక్ తయారీ సంస్థ బీఎండబ్ల్యూ మోటొరాడ్  సరికొత్త కాన్సెప్ట్ మోటార్‌సైకిల్ 'బీఎండబ్ల్యూ ఆర్20' ఆవిష్కరించింది. చూడటానికి చాలా అద్భుతంగా ఉన్న ఈ బైక్ ఓ ప్రత్యేకమైన డిజైన్ కలిగి.. చూడగానే ఆకర్శించే విధంగా ఉంది.కొత్త బీఎండబ్ల్యూ ఆర్20 బైక్ 2000 సీసీ ఎయిర్ ఆయిల్ కూల్డ్ బాక్సర్ ఇంజన్‌ను పొందుతుంది. అయితే ఈ ఇంజిన్ పనితీరు గణాంకాలను కంపెనీ వెల్లడించలేదు. ఇంజన్ కొత్త సిలిండర్ హెడ్ కవర్లు, కొత్త బెల్ట్ కవర్, కొత్త ఆయిల్–కూలర్ కూడా ఉన్నాయి.మోడ్రన్ క్లాసిక్ మోటార్‌సైకిల్ డిజైన్ కలిగిన ఈ బైక్ సరికొత్త గులాబీ రంగులో ఉంటుంది. సింగిల్ సీటును క్విల్టెడ్ బ్లాక్ ఆల్కాంటారా అండ్ ఫైన్–గ్రెయిన్ లెదర్‌లో అప్‌హోల్స్టర్ చేసారు. ఇందులో కొత్త ఎల్ఈడీ హెడ్‌లైట్, 3డీ ప్రింటెడ్ అల్యూమినియం రింగ్‌లో ఇంటిగ్రేటెడ్ డేటైమ్ రన్నింగ్ లైట్ వంటివి ఉన్నాయి.బీఎండబ్ల్యూ ఆర్20 బైక్ 17 ఇంచెస్ ఫ్రంట్ స్పోక్ వీల్.. 17 ఇంచెస్ రియర్ బ్లాక్ డిస్క్ వీల్ పొందుతుంది. వెనుక టైర్ 200/55, ముందు టైరు 120/70 పరిమాణం పొందుతుంది. బీఎండబ్ల్యూ పారాలెవర్ సిస్టమ్ క్రోమ్–మాలిబ్డినం స్టీల్ స్వింగార్మ్, అల్యూమినియం పారాలెవర్ స్ట్రట్ ఇందులో ఉపయోగించారు. కాబట్టి రైడర్ మంచి రైడింగ్ అనుభూతిని పొందవచ్చు.

## విప్రో మాజీ బాస్ వేతనం 166 కోట్లు

న్యూఢిల్లీ, మే 25: విప్రో మాజీ సీఈవో, ఎండీ థెరీ డెలాపోర్ట్ గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.165 కోట్ల వార్షిక వేతనం అందుకున్నారు. దేశీయ ఐటీ రంగంలో అత్యధిక వేతనం అందుకున్నది ఆయనే కావడం విశేషం. 20 మిలియన్ డాలర్లు లేదా రూ.165 కోట్లు అందుకున్నట్లు కంపెనీ విడుదల చేసిన వార్షిక నివేదికలో వెల్లడించింది. గత నెలలో విప్రో సీఈవో పదవికి ఆయన రాజీనామా చేయడంతో ఈ స్థానంలో శ్రీనివాస్ పైల్లె నియమితులయ్యారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికిగాను డెలాపోర్ట్ వేతనం కింద 3.9 మిలియన్ డాలర్లు అందుకోగా, అలవెన్స్ కింద మరో 5 మిలియన్ డాలర్లు, అదనపు చెల్లింపుల కింద 7 మిలియన్ డాలర్లు, దీర్ఘకాలిక పరిహారం కింద మరో 4 మిలియన్ డాలర్లు అందుకున్నారు.





## దెయ్యం బెడ్‌రూమ్‌లోకి వచ్చిన ఫీల్

నవీన్‌చంద్ర హీరోగా రూపొందుతోన్న హారర్ క్రైమ్ వెబ్‌సిరీస్ 'ఇన్‌స్పెక్టర్ రిషి'. సునైన, కన్నా రవి, శ్రీకృష్ణ దయాల్, మాలినీ జీవరత్నం, కుమార్ వేల్ కీలక పాత్రధారులు. నందిని జె.ఎస్ దర్శకత్వంలో సుఖ్‌దేవ్ లాహిరి నిర్మిచారు. ఈ నెల 29న అమెజాన్ ఒరిజినల్‌గా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర యూనిట్ మాట్లాడారు. 'చిన్నప్పట్నుంచీ హారర్ సినిమాలు చూడటం, హారర్ కథలు చదవడం ఇష్టం. ఆ ఇష్టంతో తయారు చేసుకున్న కథ ఇది. ఇదొక వెరైటీ కంటెంట్. అందరికీ నచ్చే సిరీస్ అవుతుంది' అని దర్శకురాలు నందిని చెప్పారు. అన్ని ఎమోషన్సూ ఉన్న హారర్ థ్రిల్లర్ ఇదని, ఇలాంటి కేరక్టర్ దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని, వందరోజులు కష్టపడి ఈ సినిమాకు పనిచేశానని, షూటింగ్ పూర్తయ్యాక ఇంటికెళ్తే ఈ సిరీస్‌లోని దెయ్యం బెడ్ రూమ్‌లోకి వచ్చిన ఫీలింగ్ కలిగేదని, అలాంటి భావనే ఆడియన్స్‌కి కలుగుతుందని హీరో నవీన్‌చంద్ర అన్నారు.



## ఆ సినిమానే నన్ను మార్చింది

ప్రియమణి సెకండ్ ఇన్నింగ్స్ అభినందనీయంగా ఉంది. ఆమె బాలీవుడ్‌లో నటించిన 'ఆర్టికల్ 370' చిత్రం ఇటీవలే విడుదలై విమర్శకుల ప్రశంసలందుకుంటున్నది. ఏప్రిల్ 10న అజయ్‌దేవగణ్‌తో ఆమె నటించిన 'మైదాన్' కూడా విడుదల కానుంది. ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీం జీవితం ఆధారంగా అమిత్‌శర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రియమణి కీలక పాత్ర పోషించింది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా మీడియాతో ఆసక్తికరంగా మాట్లాడింది ప్రియమణి. 'కెరీర్ తొలినాళ్లలో ఏది తప్పో ఏది ఒప్పో తెలిసేది కాదు. వచ్చిన ప్రతి పాత్రకూ ఒప్పుకునేదాన్ని. 'పరుత్తివీరన్' నటిగా నా దృక్పథాన్ని మార్చింది. ఆ సినిమాతో జాతీయ అవార్డు అందుకున్నాను. అప్పట్నుంచి స్వీయవిమర్శను అలవరచుకున్నాను. కొత్తగా చేయాలనే తపన మొదలైంది. కథలు ఎంచుకునే తీరు మారింది. ఇప్పుడు నా వయసుకు తగ్గ పాత్రలు చేస్తున్నాను. నటిగా నా బాధ్యత మరింత పెరిగినట్టుగా ఉంది' అంటూ చెప్పుకొచ్చింది ప్రియమణి. అజయ్‌దేవగణ్‌తో కలిసి 'మైదాన్'లో నటించడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేసింది. అజయ్‌దేవగణ్‌ను ఓ అద్భుతంగా ఆమె అభివర్ణించింది. కళ్లతోనే అన్ని భావాలూ పలికించగల అద్భుతమైన నటుడు అజయ్‌దేవగణ్ అనీ, రేపు 'మైదాన్'లో ఆయన్ను చూసి ప్రేక్షకులు ఆశ్చర్యపోతారని తెలిపింది ప్రియమణి.



## శర్వా స్టైలిష్ అవతార్

హీరో శర్వానంద్ 35వ సినిమా 'మనమే'. కృతిశెట్టి కథానాయిక. రామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టిజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా గురువారం సినిమాలోని తొలి పాటను మేకర్స్ విడుదల చేశారు. 'ఇక నామాటే..' అంటూ సాగే ఈ పాటను కృష్ణ చైతన్య రాయగా, హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరపరిచి, ఆలపించారు. యువతరం ప్రేక్షకులే లక్ష్యంగా తయారైన ఈ పాట చూడటానికి, వినడానికీ కూడా బావుంటుందని మేకర్స్ చెబుతున్నారు. లండన్‌లోని అద్భుతమైన లొకేషన్స్‌లో విష్ణుశర్మ, జ్ఞానశేఖర్ వీఎస్ లావిష్ చిత్రీకరణ, శర్వానంద్ ట్రెండీ స్టైలిష్ పెర్‌ఫార్మెన్స్ ఈ పాటలో కనువిందు చేస్తాయని వారు చెబుతున్నారు. శ్రాస్తి వర్మ ఈ పాటకు కొరియోగ్రఫీ అందించారు. శర్వా మునుపెన్నడూ లేనంత ట్రెండీ స్టైలిష్ అవతార్‌లో ఈ పాటలో కనిపిస్తున్నాడు. బాలనటుడు విక్రమ్ ఆదిత్య కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి మాటలు: అర్జున్ కార్తిక్, ఠాగూర్, వెంకీ, సహనిర్మాత: వివేక కూచిభొట్ల.



## లండన్‌లో లగ్జరీ హౌస్

అగ్ర కథానాయకుడు ప్రభాస్ లండన్‌లో ఓ విలాసవంతమైన ఇంటిని కొనుగోలు చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ వార్త సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. గతంలో షూటింగ్ కోసం లండన్ వెళ్లినప్పుడు ప్రభాస్ అదే ఇంటిలో బస చేసేవాడని, తన అభిరుచికి తగిన ఇల్లు కావడంతో భారీగా అద్దె చెల్లించేవాడని తెలిసింది. కొద్దిరోజుల క్రితం ఆ ఇంటిని అమ్మకానికి పెట్టడంతో ప్రభాస్ భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకున్నాడని అంటున్నారు. అయితే ఈ వార్తల్లో నిజమెంతో అనేది స్పష్టత లేదు. ప్రస్తుతం ప్రభాస్ సైన్స్ ఫిక్షన్ 'కల్కి 2898' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న ప్రేక్షకుల ముందుకురానుంది. కమల్‌హాసన్, దీపికా పడుకోన్, అమితాబ్‌బచ్చన్, దిశా పటానీ తదితరులు ముఖ్యపాత్రల్ని పోషిస్తున్నారు. ఈ సినిమాతో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' చిత్రంలో నటిస్తున్నారు ప్రభాస్.

## తండ్రి బాటలో నడిచే కొడుకు



రాఘ్జ్ హీరోగా రూపొందుతున్న చిత్రం 'ఫైటర్ రాజా'. కృష్ణప్రసాద్ వత్యం దర్శకుడు. దినేష్ యాదవ్, పుష్పక్ జైన్ నిర్మాతలు. గురువారం ఈ సినిమా టీజర్‌ను హీరో విశ్వక్‌సేన్ విడుదల చేశారు. తండ్రి అడుగుజాడల్లో నటించే కొడుకు కథే ఈ సినిమా అని టీజర్ చెబుతున్నది. హీరో కేరక్టరైజేషన్ ఈ సినిమాకు హైలైట్ అని మేకర్స్ చెబుతున్నారు. 'ఈ సినిమాకు సంబంధించిన ప్రతిదీ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. పోస్టర్ డిజైన్. కలర్ గ్రేడింగ్, విజువల్స్ అన్నీ బావున్నాయి. టీజర్ ఆసక్తికరంగా ఉంది. చాలారోజుల తర్వాత చంద్రశేఖర్ యేలేటి సినిమా వైబ్ ఈ టీజర్‌లో చూశాను. రాఘ్జ్‌లోని ప్రతిభ సర్‌ప్రైజ్ చేసింది. తప్పకుండా ఈ సినిమా హిట్ అవుతుంది' అని విశ్వక్‌సేన్ శుభాకాంక్షలు అందించారు. ఇంకా చిత్ర యూనిట్ మాట్లాడారు. మాయాకృష్ణన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, చక్రధర్, శివ నందు, రోషన్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: శ్రీధర్ కాకిలేటి, సంగీతం: స్మరణ్ సాయి.

## అందుకే బాలీవుడ్ వద్దనుకున్నా!



ప్రస్తుతం దక్షిణాదిలో లక్కీయెస్ట్ హీరోయిన్ ఎవరంటే అందరూ త్రిష పేరునే చెబుతున్నారు. ఇక కెరీర్ ముగిసిపోయింది అనుకుంటున్న తరుణంలో ఈ భామ ఒక్కసారిగా తారాపథంలో దూసుకువచ్చింది. 'పొన్నియన్ సెల్వన్' చిత్రంతో సక్సెస్‌ఫుల్ సెకండ్ ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టింది. ప్రస్తుతం ఈ భామ చేతిలో పలు భారీ చిత్రాలున్నాయి. దక్షిణాదిలో అగ్ర నాయికలందరూ ప్రస్తుతం బాలీవుడ్‌లో కూడా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. హిందీలో కూడా ఈ అమ్మడికి అవకాశాలొస్తున్నాయని చెబుతున్నారు. ఇదే విషయమై త్రిష స్పందిస్తూ "కట్టామిఠా' (2010) చిత్రంతో హిందీలో అడుగుపెట్టాను. ఆ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఆ సినిమా ఫెయిల్యూర్ వల్లే నాకు బాలీవుడ్‌లో అవకాశాలు రాలేదని చాలా మంది అనుకున్నారు. అందులో నిజం లేదు. ఆ సమయంలో నా కుటుంబాన్ని ముంబయికి మార్చడానికి మనసు ఒప్పుకోలేదు. బాలీవుడ్‌కు వెళితే ఇక్కడ చాలా సినిమాలను వదులుకోవాల్సి ఉంటుంది. అప్పుడు దక్షిణాదిలో నాకున్న క్రేజ్ దృష్ట్యా బాలీవుడ్ సినిమాలు వొద్దనుకున్నాను' అని చెప్పింది